ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

**బులెటిన్ నెం. XXXIV/28/2023**

**రాష్ట్ర రైతాంగానికి**

**వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు**

**తేది: 07.04.2023 (శుక్రవారం) నుండి 11.04.2023 (మంగళవారం) వరకు**

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

### గత మూడు రోజుల వాతావరణం:

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 35 నుండి 40 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20 నుండి 27 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

### రాబోవు ఐదు రోజుల వాతావరణం:

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 36 నుండి 40 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20 నుండి 27 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

### హెచ్చరిక:

రాబోవు రెండు రోజులలో రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలు మరియు వడగళ్ళతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

### ముందస్తు వడగళ్ళ వాన సూచనలకు రైతులు పాటించ వలసిన యాజమాన్య పద్ధతులు

- రాష్ట్రంలో అక్కడక్కడ వివిధ జిల్లాలలో వడగళ్ళ వర్షాలు కురిసే సూచనలున్నందున రైతులు చెట్ల క్రింద నిలబడరాదు మరియు పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల క్రింద ఉంచరాదు.
- వడగళ్ళ వర్ష సూచనలున్నందున పశువులు, మేకలు మరియు గొర్రెలను సురక్షిత ప్రాంతంలో ఉంచవలెను.

- ఉరుములు పిడుగులు పడే సమయంలో రైతులు విద్యుత్ స్థంబాలు, విద్యుత్ తీగలు మరియు చెరువులు, నీటి కుంటలకు దూరంగా ఉండవలెను.
- వర్షాలు కురిసే సూచనలున్నందున అధిక వర్షపు నీరు బయటికి పోవడానికి ఆరుతడి మరియు కూరగాయ పంటలు పండించే పొలంలో మురుగు కాలువలు ఏర్పాటు చేసుకోవాలి.
- వర్షాలు కురిసే సూచనలున్నందున కోసిన పంటలను ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రాంతానికి తరలించవలెను. మార్కెట్ కు తరలించిన దాన్యం తడవకుండా టార్పాలిన్ తో కప్పి వుంచవలెను.
- కోతకు సిద్దంగా ఉన్న కూరగాయ పంటలను కోసుకోవాలి.

**వరి**

- వరి సాగు చేసే రైతులు వరిగట్లను శుభ్రంగా ఉంచుకోవాలి లేనట్లయితే గట్లమీద ఉండే కలుపు మొక్కలపైన కాండం తొలుచు పురుగు మరియు అగ్గి తెగులు నివసించి వరి పంటను ఆశించును.
- రాష్ట్రంలో ప్రస్తుతం వరి పంట అంకురం దశ నుండి గింజ గట్టిపడే దశలో ఉన్నది.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో కాండంతొలుచు పురుగు నివారణకు పిలకలు లేదా దుబ్బు చేసే దశలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకి 10 కిలోల చొప్పున వేసిన రైతులు పొట్ట దశలో 0.3 మి. లీ. క్లోరాంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. టెట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుతం నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతల వలన వరిలో కంకినల్లి గమనించడమైనది. నివారణకు 5 మి.లీ. డైకోఫాల్ లేదా 1 మి.లీ. స్పైరోమేసిఫెన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో అగ్గి తెగులు గమనించడమైనది. అగ్గి తెగులు నివారించడానికి ట్రైసైక్లోజోల్ ఎక్కువగా వాడుతున్నారు. అయితే ఒకే శిలీంద్రనాశినిని అదే ప్రాంతాల్లో కొన్ని సంవత్సరాలపాటు వాడిన సందర్భాల్లో తెగులు కలుగజేయు శిలీంద్రం తట్టుకొనే శక్తిని సంతరించుకుంటుంది. కావున తెగుళ్ళు మరియు పురుగు మందులను మార్చి మార్చి పిచికారి చేయాలి.

- వరి పైరు చిరుపొట్ట దశలో అగ్గి తెగులు లక్షణాలు గమనించినట్లయితే ఆఖరి దఫా నత్రజని ఎరువును కొన్ని రోజులు తాత్కాలికంగా నిలిపివేయాలి. లక్షణాలు గమనించినట్లయితే పొలాన్ని ఆరబెట్టవద్దు. తద్వారా ఉధృతి అధికమయ్యే అవకాశం ఉంది.
- వరి పైరు పూతదశ నుండి గింజ పాలు పోసుకునే దశలో అగ్గితెగులు లక్షణాలు తొలిదశలో గమనించినట్లయితే నివారణకు 2.5 గ్రా. ట్రైసైక్లోజోల్ + మాంకోజెబ్ లేదా 1.6 మి.లీ. ఐసోప్రోథయోలేన్ లేదా 2.5 మి.లీ. కాసుగామైసిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఉధృతి అధికంగా ఉన్నట్లయితే 1 మి.లీ. అజాక్సీస్ట్రోబిన్ + ట్రైసైక్లోజోల్ లేదా 0.4 గ్రా. టెబుకోనజోల్ + ట్రైఫ్లోక్సీస్ట్రోబిన్ 75 డబ్ల్యు జి లేదా 2 మి.లీ. పికాక్సీస్ట్రోబిన్ + ట్రైసైక్లోజోల్ లేదా 1 మి.లీ. అజాక్సీస్ట్రోబిన్ + డైఫెన్ కొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో రాష్ట్రంలో అక్కడక్కడ వరిలో పాము పొడతెగులు గమనించడమైనది. నివారణకు 2 మి.లీ. హెక్సాకొనజోల్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ లేదా 0.4 గ్రా. టెబుకోనజోల్ + ట్రైఫ్లోక్సీస్ట్రోబిన్ 75 డబ్ల్యు జి మందును లీటరు నీటికి కలిపి కాండం మొదలు తడిచేలా పిచికారి చేయాలి.

## మొక్కజొన్న

- మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకుల సుడులు తడిచేలా పిచికారి చేయాలి.

## వేరుశనగ

- వేరుశనగలో కాండం కుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు 2.5 గ్రా. కార్బండజిమ్ + మాంకోజెబ్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

- వేరుశనగలో టిక్కాఆకుమచ్చ తెగులు గమనించడమైనది. నివారణకు 1.0 మి.లీ. టేబ్యుకోనజోల్ లేదా 2 గ్రా. క్లోరోథాలోనిల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**రబీ ఆముదము**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ఆముదములో కాయ తొలుచు పురుగు గమనించడమైనది. నివారణకు 2 మి.లీ. ప్రోఫెనోఫాస్ లేదా 1 మి.లీ. నోవాల్యూరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ఆముదములో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు 0.2 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 1 మి.లీ. నోవాల్యూరాన్ లేదా 2 మి.లీ. ప్రోఫెనోఫాస్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**పెసర మరియు మినుములు**

- మొగ్గ, తోలి పూత మరియు పింద దశలో శనగపచ్చ మరియు మారుక మచ్చల పురుగుల నివారణకు 5% వేప గింజల కాషాయం లేదా 5 మి.లీ. వేప నూనె లేదా 1 మి.లీ. ఇండాక్సాకార్బ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- కాయ తొలిచే పురుగు (శనగపచ్చ మరియు మారుక మచ్చల పురుగు) ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే 0.2 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- తెల్లదోమ నివారణకు 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేనియెడల పల్లాకు తెగులు వ్యాప్తి చెందును.

- బూడిద తెగులు నివారణకు 0.5 గ్రా. మైక్లోబుటానిల్ లేదా 1 గ్రా. కార్బండజిమ్ మందును లీటరు నీటికి కలిపి 10-15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

**నువ్వులు**

- నువ్వుల పంటలో రసం పీల్చే పురుగుల నివారణకు, 1 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- నువ్వుల పంటలో ఆకుగూడు మరియు కాయతొలుచు పురుగు నివారణకు, 2 మి.లీ. ప్రోఫెనోఫాస్ లేదా 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**టమాట**

- టమాటలో పొగాకు లద్దెపురుగు, శనగ పచ్చ పురుగు మరియు సూది పురుగుల ఉధృతిని గమనించడానికి ఎకరాకు 10 చొప్పున లింగాకర్షకబుట్టలు అమర్చుకోవాలి. అజాడిరక్టిన్ (వేపనూనె) 10000 పి.పి.ఎం 2-3 మి.లీ. మందును లీటరు నీటికి కలిపి 10 రోజులకు ఒకసారి పిచికారి చేయాలి. ఈ పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు 1.5 మి.లీ. నోవాల్యూరాన్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**మిరప**

- మిరపలో కాయకుళ్ళు తెగులు గమనించినట్లయితే, నివారణకు 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**వంగ**

- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు నివారణకు ఎకరానికి 10-15 లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి.  తలలను త్రుంచి 10000 పి.పి.యమ్ వేపనూనెను 3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.  పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్.

**ఉల్లి**

- తామరపురుగులు మరియు నీలి ఆకుమచ్చ తెగులు రాకుండా 2 మి.లీ. ఫిప్రోనిల్ + 2.5 గ్రా. మాంకోజెబ్ మందును లీటరు నీటికి కలిపి 8-10 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

**బెండ**

- బెండలో తెల్లదోమ నివారణకు 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేనియెడల పల్లాకు తెగులు వ్యాప్తి చెందును.

**మామిడి**

- పిందె  నుండి కాయ దశలో ఉన్న మామిడి తోటలకు నేల స్వభావం బట్టి నీరు తడులు ఇవ్వాలి.
- మామిడిలో పండు ఈగ నివారణకు పిందె దశ నుండే పండు ఈగ ఆకర్షక బుట్టలు (డార్స్ ల్యూర్) ఎకరానికి 08-10 చొప్పున అమర్చుకోవాలి.
- మామిడిలో మంగు నివారణకు 2 గ్రా. కార్బెండజిం + మాంకోజేబ్ మిశ్రమ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- రాష్ట్రంలో అక్కడక్కడ మామిడిలో తేనెమంచు పురుగులు గమనించడమైనది. నివారణకు పూమొగ్గ దశలో 2 మి.లీ డైమిథోయేట్ లేదా 0.3 మి.లీ ఇమిడాక్లోప్రిడ్ లేదా 0.3 గ్రా. థయోమిథక్సిన్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- మందుల పిచికారికి పవర్ స్ప్రేయర్ వాడినట్లయితే మందుల మోతాదు రెట్టింపు చేసి నీటి పరిమాణమును సగానికి తగ్గించి పిచికారి చేయాలి.

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో అమ్మతల్లి మరియు కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
    - గొర్రెలు మరియు మేకలలో నట్టల నివారణకు నట్టల నివారణ మందును త్రాగించవలెను.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

-----------------------------------------------------------------

ప్రకటన: ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి, వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్ ఫోన్. నెం. 9989625231

# PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY

**Agro Climate Research Centre (ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**

**Bulletin No. XXXIV/28/2023**

# WEATHER BASED AGROMET ADVISORIES FOR TELANGANA STATE

**FROM DATE: 07.04.2023(Friday) TO 11.04.2023 (Tuesday)**

**Grameen Krishi Mausam Seva (GKMS Project)**

## INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

## Weather details of past 3 days:

During last three days, light to moderate rains occurred at isolated places over different parts of the State. The maximum and minimum temperatures ranged between $35^0$C to $40^0$C and $20^0$C to $27^0$C respectively.

## Forecasted weather for the next 5 days:

As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains very likely to occur at few places over different parts of the State during next five days. The maximum and minimum temperatures are likely to range between $36^0$C to $40^0$C and $20^0$C to $27^0$C respectively.

## Warning

Thunderstorm accompanied with Lightning, Hailstorm and gusty winds very likely to occur at isolated places in the districts of Adilabad, Kumarambheem Asifabad, Mancherial, Nirmal, Nizamabad, Jagtial, Rajanna Sircilla, Karimnagar, Peddapalli, Mahabubabad, Warangal, Hanumakonda, Jangaon, Siddipet, Yadadri Bhuvanagiri, Rangareddy, Hyderabad, Medchal Malkajgiri, Vikarabad, Sangareddy, Medak, Kamareddy, Mahabubnagar during next two days.

## Weather based Agromet Advisories

## Pre Hailstorm Management Strategies

- In view of the hailstorm forecast, farmers are advised not to stand under the trees and don’t allow the Cattle / Goats / Sheep’s to take shelter under trees.
- In view of the hailstorm forecast, allow Cattle, Sheep, Goat stay back in protected sheds only.
- **Move away from water bodies, electric poles and wires.**
- In ID crops provide drainage channels to remove excess water.
- Transport the harvested produce to the safe places or cover with tarpaulins.
- Harvest the matured grain Maize and Vegetables.

### Rice

- Farmers are advised to keep the paddy field bunds clean, in order to avoid Stem Borer and Blast disease during the crop season as the weeds act as alternate hosts.
- In the state rice crop is from Panicle Initiation to Grain Hardening stage.
- Farmers are advised to spray Chlorantriniliprole @ 0.3 ml or Tetraniliprole @ 0.5 ml per liter of water at booting stage, those who are already applied Carbofuran 3G granules @ 10 kg per acre at tiller initiation to maximum tillering stage.
- Prevailing high temperatures are congenial for the incidence of Panicle Mite in rice. To control, spray Dicofol @ 5 ml or Spiromesifen @ 1 ml per liter of water.
- Farmers are advised not to use Tricyclazole continuously to control blast. Asked to rotate use some other chemicals.
- If blast is observed during booting stage advised not to apply final dose of nitrogen fertilizer.
- Prevailing weather conditions are congenial for incidence of Blast disease in rice. Monitor the incidence of the disease, spray Tricyclazole + Mancozeb @ 2.5 g or Isoprothiolane @ 1.6 ml or Kasugamycin @ 2.5 ml per litre of water. If incidence is severe Azoxystrobin + Tricyclazole @ 1 ml or Tebuconazole + Trifloxystrobin @ 0.4 g or Picoxystrobin + Tricyclazole @ 2 ml or Azoxystrobin + Difenoconazole @ 1 ml per liter of water.

- In some of the places, prevailing weather conditions are congenial for the incidence of Sheath Blight in rice. To control, spray Hexaconazole @ 2 ml or Propiconazole @ 1 ml or Tebuconazole + Trifloxystrobin 75 WG @ 0.4g per liter of water.

**Maize**

- Incidence of Fall Army Worm observed in Maize. To control, spray Chlorantriniliprole @ 0.4 ml or Spinotorum @ 0.5 ml per liter of water around the whorls.

**Groundnut**

- Incidence of Stem Rot is noticed in groundnut. To control, spray Carbendazim + Mancozeb @ 2.5 g per liter of water.
- Incidence of Tikka Leafspot is noticed in groundnut. To control, spray Tebuconazole @ 1.0 ml or Chlorthalonil @ 2.0 g per liter of water.

**Rabi Castor**

- Prevailing weather conditions are congenial for the incidence of Capsule Borer in Castro. To control, spray Profenophos @ 2 ml or Novaluron @ 1 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Spodoptera in Rabi Castor. To control, spray Flubendiamide @ 0.2 ml or Novaluron @ 1 ml or Profenophos @ 2 ml per liter of water.

**Greengram and Blackgram**

- To control Pod Borers at flowering and pod formation stage apply 5% NSKE or Neem Oil @ 5 ml or Indoxacarb @ 1 ml per liter of water.
- If incidence of Pod Borers is severe, spray Flubendiamide @ 0.2 ml or Chlorantriniliprole @ 0.3 ml per liter of water.
- To control white fly, spray Monocrotophos @ 1.6 ml or Acephate @ 1.5 g per liter of water otherwise they will spread the Yellow Vein Mosaic Virus.
- Prevailing weather conditions are congenial for the incidence of Maruca. Monitor the incidence if the incidence is severe, to control spray
- To control Powdery Mildew, spray Myclobutanil @ 0.5g or Carbendazim @ 1 g per liter of water twice at 10-15 days interval.

**Sesamum**

- Incidence of sucking pest is noticed in Sesamum. To control, spray Acephate @ 1 g per liter of water.
- To control Leaf Webber and Capsule Borer in Sesamum, spray Profenophos @ 2 ml or Monocrotophos @ 1.6 ml or Chlorpyriphos @ 2.5 ml per liter of water.

**Tomato**

- Arrange 10 pheromone traps per acre to monitor the incidence of Spodoptera, Helicoverpa and Pin Worm. As a preventive measure during initial stage spray Azadirachtin 10000 PPM @ 3 ml per liter of water. If incidence is more spray Novaluron @ 1.5 ml or Emamectin Benzoate @ 0.4g or Flubendiamide @ 0.25 ml or Chlorantriniliprole @ 0.3 ml per liter of water.

**Chilli**

- Prevailing weather conditions are congenial for the incidence of Fruit Rot in Chillies. To control spray Copper-Oxy-Chloride @ 3 g or Mancozeb @ 2.5g or Propiconazole @ 1 ml per liter of water.

**Brinjal**

- To control shoot and fruit borer install 10-15 pheromone traps per acre followed by spraying of Neem Oil 10000 PPM @ 3 ml per liter of water. Pinching of shoot tips is also advised. If incidence is more spray Flubendiamide @ 0.25 ml or Emamectin Benzoate @ 0.4 g.

**Onion**

- To avoid the incidence of Thrips and Purple Blotch spray Fipronil @ 2 ml + Mancozeb @ 2.5g per liter of water twice at 8-10 days interval.

**Bhendi**

- To control white fly in Bhendi, spray Monocrotophos @ 1.6 ml or Acephate @ 1.5 g per liter of water otherwise they will spread the Yellow Vein Mosaic Virus.

**Mango**

- Irrigate the orchards during fruit set and development stage as per soil condition.
- To control fruit fly in mango, install and erect 08-10 pheromone traps per acre at marble size fruit development stage.
- To control Mangu in Mango, spray Carbendazim + Mancozeb @ 2 g per liter of water.
- Prevailing weather conditions are congenial for incidence of Hopper in Mango. To control, spray Dimethoate @ 2 ml or Imidacloprid @ 0.3 ml or Thiomethoxim @0.3 g. at flower bud initiation stage.
- If power sprayers are used for spraying of pesticides double the dose of the pesticides and reduce the water quantity by 50%.

**Livestock**

- Prevailing weather conditions are congenial for the occurrence of
  - Chickenpox and Ranikhet in poultry birds to prevent vaccinate them
  - Advised to Deworming the Sheep and Goat to control warms

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC),**
**PJTSAU, Rajendranagar, Hyd-30.**